**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 167 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 8 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు..
# 86 వేల మందికి ఉపాధి

- ఆమోదం తెలిపిన ప్రభుత్వం
- మూడు మెగా సిటీల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 16 నెలల్లో రాష్ట్రానికి రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు



రాష్ట్రంలో రూ.1,01,899 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాటితో ఏర్పాటయ్యే పరిశ్రమల ద్వారా 86,030 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) శుక్రవారం సమావేశమైంది. 26 సంస్థల నుంచి అందిన పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. సీఎం మాట్లాడుతూ 'పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన సంస్థల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడం కాదు. అవి కార్యరూపం దాల్చేలా చూడాలి. కూటమి అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో నిర్వహించిన 12 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.8,08,899 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలను ఆమోదించాం. వాటిద్వారా సుమారు 7,05,870 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఆమోదించిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు చూడాలి. పారిశ్రామికవేత్తల నుంచి ఫిర్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వైకాపా ప్రభుత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు భూములు కేటాయించినా ఇప్పటికీ ప్రారంభం కాని ప్రాజెక్టులను గుర్తించాలి. పురోగతి లేకపోతే

వివరాలు 2లో..



## ప్రపంచాన్ని 150 సార్లు ధ్వంసం చేయగలమన్న ట్రంప్..

అమెరికా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దగ్గర ఉన్న అణుబాంబుల గురించి మాట్లాడుతూ ప్రపంచ దేశాలను హెచ్చరించారు. అన్ని దేశాలకంటే తమ దగ్గరే ఎక్కువ అణుబాంబులు ఉన్నాయని అన్నారు. వాటితో ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు ధ్వంసం చేయగలమని బెదిరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అణు బాంబులు కలిగిన దేశాల్లో తామే నెంబర్ వన్ అని ఆయన అన్నారు. తమ దగ్గర ఉన్న అణుబాంబు లతో ప్రపంచాన్ని 150 సార్లు ధ్వంసం చేయగలమని చెప్పారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..



## శ్రీ చరణికి ఏపీ ప్రభుత్వం నజరానా..

గ్రూప్-1 ఉద్యోగం, రూ.2.5 కోట్లు, ఇంటి స్థలం.

అమరావతి, నవంబర్ 07: రాష్ట ప్రభుత్వం టీమిండియా క్రికెట్ శ్రీ చరణి కి భారీ బహుమతులు ప్రకటించింది. శ్రీ చరణి రూ.2.5 కోట్లు, గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం కూడా ఇస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం వరల్డ్ కప్ విజయం తరువాత మొదటి సారిగా రాష్టానికి వచ్చిన శ్రీ చరణి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌లను కలిశారు. ఈ సందర్భంగా శ్రీ చరణి ని సీఎం ప్రశంసించారు. అనంతరం శ్రీ చరణి మంగళగిరి క్రికెట్ స్టేడియంను సందర్శించారు. ఆ తర్వాత అమరావతి నుంచి విజయవాడ చేరుకుని

వివరాలు 2లో..




## రైతు వ్యతిరేక చట్టాల పై ఎన్జీ రంగా పోరాటం చేశారు

అమరావతి, నవంబరు 07: ఆచార్య ఎన్జీ రంగా కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. గుంటూరులో శుక్రవారం ఆచార్య ఎన్జీ రంగా జయంతి సభ జరిగింది, ఈ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఆచార్య ఎన్జీ రంగా ఓ వైపు దేశం కోసం, మరో వైపు రైతుల కోసం పోరాడారని చంద్రబాబు నొక్కి చెప్పారు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కి చెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని జవహర్ లాల్ నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్ తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటి సారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తు చేశారు సీఎం చంద్రబాబు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణని గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని కానీ వైసీపీ

వివరాలు 2లో..

## 150 సంవత్సరాల స్ఫూర్తికి వందనం



తాడేపల్లి, నవంబర్ 07: భారతీయ జాతి గౌరవానికి ప్రతీకగా నిలిచిన వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. వందేమాతరం

వివరాలు 2లో..

## జగన్ ప్రభుత్వం క్రెడిట్ చోరీ తప్ప ఆయన చేసిందేమీ లేదంటూ



అమరావతి, నవంబర్ 07: వైఎస్ జగన్ పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ప్రభుత్వ హయాంలో క్రెడిట్ చోరీ తప్ప ఆయన చేసిందేమీ లేదంటూ ఎద్దేవా చేశారు. ఆయన పాలనంతా దోపిడీ, విధ్వంసమే ధ్యేయంగా సాగిందన్నారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి

వివరాలు 2లో..

## బీహార్ లో ఓటింగ్ శాతాలే విజేతల్ని నిర్ణయిస్తాయా?

తొలిదశ లోనే బీహార్ లెక్క తేలిపోయిందా ?

రికార్డు స్థాయిలో 64.66 శాతం ఓట్ల పోలింగ్




బీహార్, నవంబర్ 07: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి దశ పోలింగ్ పూర్తయింది. వచ్చేవారం రెండో దశ పోలింగ్ కూడా జరగబోతోంది. అయితే తొలి దశ పోలింగ్ లో రికార్డు స్థాయిలో 64.66 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో అతి కొద్దిసార్లు మాత్రమే ఇలా 60 శాతం పైగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఈ సారి కూడా అలాగే జరగడంతో ఎన్నికల్లో ఎన్డీయే, మహా కూటమిలో ఎవరు గెలవబోతున్నారనే దాని పై దాదాపు క్లారిటీ వచ్చేసిందన్న చర్చ జరుగుతోంది. గతంలో బీహార్ లో పోలింగ్ శాతాల ఆధారంగా అధికార పీఠం పై ఎవరు కూర్చోవాలన్నది ఓటర్లు తేల్చేసిన చరిత్ర ఉంది. లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ మధ్య గతంలో జరిగిన పోరు లోనూ ఇలాగే పోలింగ్ శాతాలే విజేతల్ని నిర్ణయించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో 60 శాతం పోలింగ్ దాటితే లాలూ ప్రసాద్ యాదవ్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసేవారు. 60 శాతం కంటే లోపు పోలింగ్ జరిగినప్పుడల్లా నితీశ్ కుమార్

వివరాలు 2లో..

## అధికారుల పని తీరు పట్ల పవన్ కళ్యాణ్ అసంతృప్తి





మంగళగిరి, నవంబర్ 07: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన శాఖ లోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0,


వివరాలు 2లో..

## ప్రజల్ని మోసం చేయడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య నిమ్మల



ప్రకాశం: వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని 2026 లోపు పూర్తి చేస్తామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి 1996 లో సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారని గుర్తు చేశారు. 30 ఏళ్ళుగా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కొనసాగటం పై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రతి 15 రోజులకోసారి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణం పై

వివరాలు 2లో..



## పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు డీపీఆర్ టెండర్లు రద్దు

- పోలవరం - బనకచర్ల డీపీఆర్‌పై కీలక నిర్ణయం.. టెండర్లను ఉపసంహరించుకున్న ఏపీ సర్కార్
- అక్టోబర్ 11న డీపీఆర్ కోసం టెండర్లను ఆహ్వానించిన సర్కార్
- ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరాలు
- తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం నేపథ్యంలో టెండర్ల రద్దుకు ప్రాధాన్యం
- కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు చేసినా ముందుకెళ్లిన ఏపీ సర్కార్ వెనకడుగు

తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కారణమైన పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపకల్పన కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసింది. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలపై స్పష్టత రానప్పటికీ, ఒకవైపు రాష్ట్రంలో ఈ ప్రాజెక్టును సీపీఐ, సీపీఎం, ఇతర వామపక్షాలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు వ్యతిరేకిస్తుండటం, మరోవైపు తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

వివరాలు 2లో..

# రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు.. 86 వేల మందికి ఉపాధి

మొదటి పేజీ తరువాయి
అనుమతులు రద్దుచేయాలి. భవిష్యత్తు అవకాశాల దృష్ట్యా ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రత్యేకపార్కు ఏర్పాటుపై దృష్టిపెట్టాలి. చిప్, సెమీకండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి' అని పేర్కొన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖలో భాగస్వామ్య సదస్సు ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. 'ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమల శంకుస్థాపనలు వేగంగా జరిగేలా చూడాలి. నాతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ సహా వివిధ శాఖల మంత్రులు శంకుస్థాపనలు చేస్తారు. విశాఖలో నిర్వహించే సదస్సులో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయి' అని పేర్కొన్నారు. సమావేశంలో మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్ పాల్గొన్నారు.

**క్లస్టర్లు.. 15 పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి**

క్లస్టర్ విధానంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. 'రాష్ట్రాన్ని 15 పారిశ్రామిక జోన్లుగా ఏర్పాటుచేసి పారిశ్రామికాభివృద్ధిపై దృష్టిపెట్టాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తాయి. కేంద్రం నుంచి అందే ప్రోత్సాహకాలు కొంత ఆలస్యమైనా.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన వాటిని వెంటనే ఇచ్చి పెట్టుబడులు చేజారకుండా చూడాలి. పారిశ్రామిక అవసరాల కోసం ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేయాలి. ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇచ్చేందుకు ముందుకొస్తే ప్రోత్సహించాలి' అని నిర్దేశించారు.

**మూడు మెగా సిటీలు**

రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు సూచించారు. 'అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగాసిటీగా అభివృద్ధి చేయాలి.
తిరుపతి, అమరావతి నగరాలనూ మెగా సిటీలుగా అభివృద్ధి చేసేలా మాస్టర్ ప్లాన్లు రూపొందించాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్‌ప్లాన్ సిద్ధంగా ఉంది. ఈ మెగాసిటీలను పర్యాటకం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. మున్సిపల్ శాఖ వాటితో సమన్వయం చేసుకోవాలి. గూగుల్ డేటా సెంటర్‌తో విశాఖకు మరిన్ని కంపెనీలు రానున్నాయి. వాటికి భూములు అందుబాటులో ఉండేలా చూడాలి. ప్రముఖ బ్రాండ్ల హోటళ్లు నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఆర్థిక నడవాలు ఏర్పాటవుతున్నాయి. వాటికి ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి' అని సూచించారు.

# జగన్ ప్రభుత్వం క్రెడిట్ చోరీ తప్ప ఆయన చేసిందేమీ లేదంటూ

మొదటి పేజీ తరువాయి
పార్థసారథి జగన్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొంథా తుపాను వేగం కంటే చంద్రబాబు ప్రభుత్వం వేగంగా స్పందించి క్షేత్ర స్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిందన్నారు మంత్రి. కానీ, ఇవేవీ కనిపించని జగన్ అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో జగన్ చేసిందంతా క్రెడిట్ చోరీనే అని విమర్శించారు. ప్రభుత్వం లోకి రావడమే ఆలస్యం విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడ్డాడని, రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు మంత్రి పార్థసారథి. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడానికి జగన్ చేసిన మోసాలు, విధ్వంసమే కారణమన్నారు. జగన్ ప్రభుత్వం హయాంలో అమ్మఒడి ద్వారా ప్రతి పిల్లవాడిని చదివిస్తానని చెప్పి, ఇంటికి ఒకరికే ఇచ్చి మోసం చేశారన్నారు. కానీ, టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నట్లు మంత్రి చెప్పారు. 67 లక్షల మంది విద్యార్థులకు ఇంటర్ వరకు రూ. 10,090 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారాయన. జగన్ ప్రభుత్వంలో చిక్కి, కోడి గుడ్ల పంపిణీలో రూ. 200 కోట్ల అవినీతి జరిగిందని, దీని పై వారు సిగ్గుపడాలన్నారు. రైతు భరోసా రూ. 14 వేలు ఇస్తామని చెప్పిన జగన్ కేవలం రూ. 7,500 మాత్రమే ఇచ్చారని విమర్శించారు. కానీ, తమ ప్రభుత్వం వచ్చాక అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు రెండు విడతలుగా రైతులకు ఇస్తున్నామని చెప్పారు మంత్రి పార్థసారథి. ఇక పెట్టు బడులు రాబట్టే విషయం లోనూ కూటమి సర్కార్ అద్భుతంగా పని చేస్తోందన్నారు మంత్రి. ఇప్పటికే రూ. 7.68 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాయని చెప్పారు. 2027-28 నాటికి 7.20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. జగన్ హాయంలో పెట్టు బడులు రాలేదన్న మంత్రి పార్థసారథి.. మీ క్రెడిట్ మాకు వద్దు మీరే జాగ్రత్తగా ఉంచుకోండి. కానీ, అబద్ధాలు మానండి అంటూ పార్థసారథి జగన్ కి హితవు చెప్పారు.

# శ్రీ చరణికి ఏపీ ప్రభుత్వం నజరానా..

మొదటి పేజీ తరువాయి
అక్కడి నుంచి కడపకు బయల్దేరి వెళ్లారు. ఏపీ ప్రభుత్వ టీ మిండియా క్రికెట్ శ్రీ చరణి కి రూ.2.5 కోట్లు ప్రకటించింది. అలాగే గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అంతకముందు క్రికెటర్ శ్రీ చరణి, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ను క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా శ్రీ చరణిని చంద్రబాబు, లోకేశ్ అభినందించారు. ప్రపంచ కప్ గెలుచుకున్న ఆనంద క్షణాలను శ్రీ చరణి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తో పంచుకున్నారు. ప్రపంచ కప్ గెలుచుకుని టీమిండియా సత్తా చాటిందని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని, ఎంతో మందికి స్ఫూర్తి నిస్తాయని చంద్రబాబు ప్రశంసించారు. అంతకు ముందు గన్నవరం విమానాశ్రయంలో శ్రీ చరణి కి మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణితో పాటుగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ ఛైర్మన్ రవినాయుడు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ చరణి కి ఘన సన్మానించారు. వాస్తవానికి శ్రీ చరణి వచ్చిన తర్వాత గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి విజయవాడ బెంజ్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ భావించింది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు తో శ్రీ చరణి భేటీ కావాల్సి ఉండటంతో ర్యాలీ ని చివరి నిమిషంలో రద్దు చేశారు. అలాగే ఇవాళ కడపలో శ్రీ చరణి ని ఘనంగా సత్కరించనున్నారు. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోషియేషన్, కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కడపలో శ్రీ చరణి తో భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు డీపీఆర్ టెండర్లు రద్దు

మొదటి పేజీ తరువాయి
వివరాల్లోకి వెళితే.. బనకచర్ల ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని భావించిన ఏపీ ప్రభుత్వం, డీపీఆర్ తయారీ కోసం అక్టోబర్ 11వ తేదీన టెండర్లను ఆహ్వానించింది. టెండర్లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 31వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించింది. అయితే, తాజాగా ఆ టెండర్లను పూర్తిగా రద్దు చేసింది. ఈ విషయం ఏపీ ప్రభుత్వ ఈ-ప్రొక్యూర్మెంట్ పోర్టల్ టెండర్ స్థితిలో 'క్యాన్సిల్' అని పేర్కొంది. అయితే, ప్రభుత్వం ఇంత వరకు దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు.
ఈ ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. తమకు నష్టం వాటిల్లుతుందని వాదిస్తూ కేంద్రం దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లింది. మరోవైపు రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం వామపక్షాలు, ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాయి. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం ముందుకే వెళ్లి టెండర్లను పిలిచింది. ఇప్పుడు అకస్మాత్తుగా టెండర్లను రద్దు చేయడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.
అయితే, ఈ టెండర్ల రద్దుకు అసలు కారణం ఏమిటనే దానిపై సందిగ్ధత నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలు, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? లేక డీపీఆర్ తయారీకి ఏ సంస్థ కూడా ఆసక్తి చూపలేదా అనే విషయం తెలియాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# రైతు వ్యతిరేక చట్టాల పై ఎన్జీ రంగా పోరాటం చేశారు

మొదటి పేజీ తరువాయి
అధికారం లోకి వచ్చిన తర్వాత జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజమెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించామని స్పష్టం చేశారు. రైతులకు పంటల బీమా చెల్లింపులో ఇబ్బంది లేకుండా చేశామని చెప్పు కొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని, నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం ఓ చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964 లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు చోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాది అని ప్రశంసించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పై పీహెచ్‌డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటిసారి మంత్రి అయిన సమయంలో ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం అన్నదాతలు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగాల వైపు వెళ్లేలా చేశానని నొక్కి చెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతన్నల ఆదాయం పెంచటం పై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. అన్నదాతలకు ఆదాయం పెరగాలంటే ఖర్చులు తగ్గాలి, దిగుబడి పెరగాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో ధాన్యం రైతులకు 24 గంటల్లోగా డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం కోసం రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు.

## విజయవాడలో క్రికెటర్ శ్రీ చరణి కి ఘన స్వాగతం




**విజయవాడ, పెన్ సత్తా, నవంబర్ 07:** భారత క్రికెటర్ శ్రీ చరణి శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమెకు రాష్ట్ర మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాప్ అధికారులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఏ సి ఏ అధ్యక్షులు కేశినేని శివనాద్, కర్యదర్శి సానా సతీష్ బాబు, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, చైర్మన్ రవి నాయుడు లు కలిసి శ్రీ చరణి కి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో పండగ వాతావరణంలో విద్యార్థులు, యువకులు, క్రికెట్ అభిమానుల నుండి శ్రీ చరణి కి ఘన స్వాగతం లభించింది. మహిళా వన్డే వరల్డ్ కప్ లో విశ్వవిజేతగా నిలిచిన టీ మిండియా జట్టుకు శ్రీ చరణి ప్రాతినిధ్యం వహించి సత్తా చాటిన విషయం తెలిసిందే.

## అధికారుల పని తీరు పట్ల పవన్ కళ్యాణ్ అసంతృప్తి

మొదటి పేజీ తరువాయి
అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితి పై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో పల్లె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17 వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు, డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## ప్రజల్ని మోసం చేయడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య నిమ్మల

మొదటి పేజీ తరువాయి
రివ్యూ చేస్తున్నారని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు పగలు, రాత్రి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వెలిగొండ నిర్మాణం పూర్తి కాకుండానే గత ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్ ప్రాజెక్టు ను ప్రారంభించారని మంత్రి రామానాయుడు ఆరోపించారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన జగన్ కు ప్రకాశం జిల్లా ప్రజల్ని మోసం చెయ్యడం లెక్కకాదని ఆరోపించారు. జగన్ చర్యలు హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. జగన్ మానసిక పరిస్థితి విచిత్రంగా ఉందని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో నిర్వాసితులకు ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. హంద్రీనివా రాయలసీమకి జీవనాడి అని స్పష్టం చేశారు. 2025లోనే హంద్రీనివా ప్రాజెక్టు పూర్తి చేశామని మంత్రి రామానాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## 150 సంవత్సరాల స్ఫూర్తికి వందనం

మొదటి పేజీ తరువాయి
150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం. బంకిం చంద్ర ఛటర్జీ రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధులలో రగిలించిన ఐక్యతా భావనే మనందరికీ ఆదర్శం. ఆ స్ఫూర్తితో మన భావితరాల కోసం, వారి అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

## ప్రపంచాన్ని 150 సార్లు ధ్వంసం చేయగలమన్న ట్రంప్..

మొదటి పేజీ తరువాయి
అణుబాంబులు కలిగిన దేశాల్లో మేమే నెంబర్ వన్. రష్యా నెంబర్ 2, చైనా నెంబర్ 3 మరో నాలుగైదు ఏళ్లలో వాళ్లు ఇంత కంటే కిందకు దిగజారవచ్చు. దాని గురించి మాట్లాడు కోవాల్సిన అవసరం లేదు. నేను రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్‌తో మాట్లాడాను. అణుబాంబులు అవసరం లేదని చెప్పాను. దాని కోసం ఖర్చు చేసే డబ్బుల్ని వేరే వాటికి ఉపయోగించు కోవచ్చు, మా దగ్గర ఉన్న అణుబాంబులతో మేము ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు ధ్వంసం చేయగలము. నాకు ప్రపంచ వ్యాప్తంగా శాంతి కావాలి అని అన్నారు. పెంటగాన్ మళ్లీ ఆయుధాల ట్రైల్స్ మొదలు పెట్టడం పై కూడా ఆయన మాట్లాడారు. ఆ విషయం ముమ్ముందు మీకే తెలుస్తుంది, మేము కొన్ని ట్రైల్స్ అయితే చేయబోతున్నాం, మిగితా దేశాలు అదే చేస్తున్నాయి, వాళ్లు చేసినపుడు మేము చేయలేమా? మేము కూడా చేస్తాం అన్నారు. ఆ విషయాలు ఇక్కడ చెప్పలేను, అందరి కంటే ఎక్కువ అణుబాంబులు మా దగ్గరే ఉన్నాయి. మేము టెస్టింగ్ చేయటాన్ని ఎప్పుడో ఆపేశాం, మిగితా వాళ్లు చేస్తూనే ఉన్నారు, అలాంటప్పుడు మేము కూడా చేస్తాం అని స్పష్టం చేశారు.

## బీహార్ లో ఓటింగ్ శాతాలే విజేతల్ని నిర్ణయిస్థాయా?

మొదటి పేజీ తరువాయి
గెలిచి సీఎం అయ్యేవారు. దీంతో ఈ 60 శాతం పోలింగ్ కు ఇక్కడ ప్రత్యేకత ఏర్పడింది. ఈసారి బీహార్ తొలి దశ ఎన్నికల్లో 64.66 శాతం పోలింగ్ నమోదు కావడంతో విజయం తమదంటే తమదని ఎన్డీయేతో పాటు మహా కూటమి నేతలు కూడా చెప్పుకుంటున్నారు. చరిత్రను గమనిస్తే 45.85 శాతం పోలింగ్ మాత్రమే నమోదైన 2005 ఎన్నికల్లో నితీశ్ కుమార్ గెలిచి సీఎం అయ్యారు. 2010 లో నితీష్ కుమార్ నేతృత్వం లోనే ఎన్నికలకు వెళ్లగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. దీంతో ఆయనే సీఎం కాగలిగారు. 2015 లో నితీష్ కుమార్ తన బద్ద విరోధి లాలూ ప్రసాద్ యాదవ్ తో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తే 52.73 శాతం పోలింగ్ నమోదైంది. దీంతో నితీష్ మరోసారి సీఎం అయ్యారు. 2020 ఎన్నికల్లోనూ 57.29 శాతం పోలింగ్ నమోదు కాగా మరో సారి నితీష్ సీఎం పీఠం కైవసం చేసుకున్నారు. అయితే గతంలో 1990 లో లాలూ ప్రసాద్ సీఎం అయినప్పుడు 62.04 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే 1995 లో 61.79 శాతం పోలింగ్ నమోదై మరోసారి లాలూ సీఎం అయ్యారు. 2000 సంవత్సరంలో 62.75 శాతం పోలింగ్ నమోదు కాగా లాలూ భార్య రబ్రీదేవి సీఎం అయ్యారు. అంతే కాదు గతం కంటే 5 శాతం పోలింగ్ పెరిగితే ప్రభుత్వం కచ్చితంగా మారింది. ఈసారి ఏకంగా గతంతో పోలిస్తే 8.5 శాతం ఎక్కువ పోలింగ్ నమోదైంది. 2020 లో 56.1 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ సారి 64.66 శాతం పోలింగ్ జరిగింది. దీంతో బీహార్ లో ప్రభుత్వ మార్పు తథ్యమన్న చర్చ జరుగుతోంది.

# వందేమాతరం పాడ మంటూ తెగేసి చెప్పిన ముస్లిం ఎమ్మెల్యే!




● వందేమాతరం పాడ మంటూ తెగేసి చెప్పిన ముస్లిం ఎమ్మెల్యే!



**ముంబై, నవంబర్ 07:** జాతీయ గీతం వందే మాతరం మరోసారి రాజకీయ వివాదానికి కేంద్ర మైంది. ముంబైలో సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబూ ఆజ్మీ వందే మాతరం పై వివాదాస్పద కామెంట్స్ చేశారు. ముస్లింలు ఎవరూ వందే మాతరం పాడలేరు. నాతో వందే మాతరం పాడించాలని ఎవరూ బలవంతం చేయలేరు అని ఎమ్మెల్యే అబూ ఆజ్మీ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కామెంట్స్ వెనుక మతపరమైన వాదన వందే మాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో ముంబైలో ఈ కొత్త వివాదం ప్రారంభమైంది. ఈ క్రమంలో ఎస్పీ ఎమ్మెల్యే అబూ ఆజ్మీ మాట్లాడుతూ.. ఎవరూ నా చేత వందే మాతరం పలికించలేరు. ఇస్లాంలో భూ మిని, సూర్యుడిని పూజించడం ఉండదు. అల్లాహ్ తప్ప మరెవరినీ ఆరాధించరు. మీరు నమాజ్ చేయనట్లే ఏ ముస్లిం కూడా వందే మాతరం పాడలేరు అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వివాదం ఎలా మొదలైందంటే ముంబై బీజేపీ అధ్యక్షుడు అమిత్ సాటమ్ వందే మాతరం వివాదానికి ఆజ్యం పోశారు. శుక్రవారం ఉదయం తమ నివాసం సమీపంలో ఏర్పాటు చేసిన జాతీయ గీతం వందేమాతరం గాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ అమిత్ సాటమ్ ఎస్పీ ఎమ్మెల్యే అబూ ఆసిం ఆజ్మీకి బహిరంగంగా ఆహ్వానం పంపారు. అమిత్ సాటమ్ దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) హ్యాండిల్ లో షేర్ చేస్తూ ఆజ్మీని ట్యాగ్ చేశారు. ఇక్కడి నుంచే వివాదం మొదలైంది. అబూ ఆజ్మీ న్యాయ పరమైన కౌంటర్ బీజేపీ ఆహ్వానానికి అబూ ఆజ్మీ న్యాయ పరమైన భాషలో సమాధానం ఇచ్చారు. ఎవరి నైనా బలవంతంగా జాతీయ గీతం పాడమని ఒత్తిడి చేయడం, ఆ వ్యక్తి మతం, అంతరాత్మ స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కును ఉల్లంఘించడమేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని ఆజ్మీ గుర్తు చేశారు. వందేమాతరం కు జాతీయ గీతం జనగణమన తో సమాన మైన చట్ట పరమైన హెూదా, రక్షణ ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను కూడా సుప్రీం కోర్టు తిరస్కరించిందని ఆయన పేర్కొన్నారు. అబూ ఆజ్మీ ఇంటి వద్ద బీజేపీ నిరసన, అబూ ఆజ్మీ కామెంట్స్ తర్వాత బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి మంగళ్ ప్రభాత్ లోధా, ముంబై బీజేపీ అధ్యక్షుడు అమిత్ సాటమ్, అసెంబ్లీ స్పీకర్ రాహిల్ నార్వేకర్ శుక్రవారం అబూ ఆసిం ఆజ్మీ ఇంటి ఎదురుగా వేదిక ఏర్పాటు చేసి వందే మాతరం ఆలపించారు. ఈ సందర్భంగా వేదిక నుంచి కొన్ని వివాదాస్పద నినాదాలు కూడా వినిపించినట్లు సమాచారం.

# చెరువులో వేలకొద్దీ "ఆధార్" కార్డులు..

● అసలు పశ్చిమ బెంగాల్ లో ఏం జరుగుతోంది ?



**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమ బెంగాల్ లో మరో సంచలన ఘటన చోటు చేసుకుంది. పూర్బస్థలీ ఉత్తర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లోని ఒక చెరువులో వేల సంఖ్యలో ఆధార్ కార్డులు బయటపడడం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం జరుగుతున్న తరుణంలో ఈ తరహా ఘటన వెలుగు లోకి రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం పట్ల పొలిటికల్ గా కూడా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. కాగా స్థానికంగా ఉన్న చెరువులో ఆధార్ కార్డులు తేలియాడుతూ ఉండడం గమనించిన గ్రామస్తులు అధికారులకు సమాచారం అందించారు. ఈ క్రమం లోనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అయితే పరిశీలనలో వేల సంఖ్యలో కార్డులు నిజమైనవేనని తేలింది. ఈ ఘటన వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయా?, లేదా వ్యక్తిగత డేటా దుర్వినియోగం జరుగుతోందా?, అన్నదాని పై తీవ్ర చర్చ నడుస్తోంది. ఇదే సమయంలో బీజేపీ ఈ సంఘటన పై తీవ్రంగా స్పందించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం పై విమర్శలు గుప్పించింది. దేశ అంతర్గత భద్రతను పణంగా పెట్టే విధంగా టీఎంసీ పాలన కొనసాగుతోందని మండి పడింది. చొరబాటు దారులకు పశ్చిమ బెంగాల్ సురక్షిత స్థావరంగా మారిందని బీజేపీ నేతలు ఆరోపించారు. ఓటరు జాబితా మార్పిడి కుట్రలో భాగంగా ఈ రకంగా వ్యవహరించారని అభివర్ణించారు. ఈ ఆధార్ కార్డులు ఎవరివి?, అవి చెరువు లోకి ఎలా చేరాయి?, వాటి వెనుక ఎవరు ఉన్నారు?, అన్న అంశాల పై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన సాదారణ నిర్లక్ష్యం కాదని, దాని వెనుక పెద్ద కుట్ర ఉందని వారు అనుమానం వ్యక్తం చేశారు. మరో వైపు అధికార టీఎంసీ మాత్రం ఈ ఘటనకు బీజేపీ రాజకీయ రంగు పులుము తోందని విమర్శించింది. ఎన్నికల ముందు వాతావరణం మసకబార్చడమే బీజేపీ లక్ష్యమని టీఎంసీ నాయకులు పేర్కొన్నారు. కానీ ఆధార్ కార్డులు వేల సంఖ్యలో ఇలా లభ్యమవ్వడం పట్ల ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ ఘటన రాబోయే ఎన్నికల దిశలో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చింతమనేని





**దెందులూరు, పెన్ సత్తా, నవంబర్ 07:** సీతంపేట, మొండూరు లలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. నియోజకవర్గ పరిధిలో 51 ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా, ఖరీఫ్ లో ఒక లక్ష 37 వేల 452 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ఎటు వంటి దళారీలకు అవకాశం లేకుండా ఎంతో పారదర్శకంగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే చింతమనేని తెలిపారు. ఖరీఫ్ సీజన్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో భాగంగా నియోజకవర్గ పరిధిలో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దెందులూరు మండలం సీతంపేట లోని విశాల సహకార పరపతి సంఘం, కొత్తగూడెం రైతు సేవ కేంద్రం వద్ద, అనంతరం పెదవేగి మండలం ముండూరు లోని సొసైటీ ప్రాంగణంలో, మరొక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రైతుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, అందువల్లనే గత వైసిపి ప్రభుత్వం లో జగన్ మోహన రెడ్డి ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను సైతం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే రైతులకు చెల్లించడం జరిగిందని, ఇప్పుడు కూడా ఖరీఫ్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలుకు ఎంతో పారదర్శకంగా అమలు చేస్తున్నామని రైతులు రైతు సేవ కేంద్రం ద్వారా తమ ధాన్యం సంబంధించిన వివరాలు నమోదు చేయించు కోవాలని అదే విధంగా జిపిఎస్ వంటి సాంకేతిక పరికరాలు అమర్చబడిన వాహనాల ద్వారానే ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని ధాన్యం కొనుగోలు జరిగిన గంటల వ్యవధి లోనే రైతులకు వారి అకౌంట్లో ధాన్యం డబ్బులు చెల్లించే లాగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతన్నలకు అండగా నిలుస్తుందని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ పరిధి లోని రైతులకు అవసరమైన గోనె సంచుల నిల్వలను ఉంచడంతో పాటు అకాల వర్షాల వల్ల ఏ ఒక్క రైతు కూడా తమ ధాన్యం గింజలు నిల్వలు ఇబ్బంది పడకుండా ఉండేలా ముందస్తుగానే టార్పాలిన్లను కూడా సంబంధిత అధికారులు సిద్ధం చేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ అంశంలో సంబంధిత ప్రభుత్వాధికారులు చొరవ చూపి రైతులకు అండగా నిలవాలని చింతమనేని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా, ఎమ్మార్వో సుమతి, సీతంపేట సొసైటీ చైర్మన్ ఎలమర్తి హేమ శ్రీనివాస్, ముందూరు సొసైటీ చైర్మన్ కొనకల్ల శివమణి గౌడ్, సొసైటీల డైరెక్టర్లు, క్లస్టర్ ఇంచార్జ్ పరస వెంకటరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిల్ కుమారి, వ్యవసాయ అధికారి శ్రీనివాసరాజు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విజయవాడలో క్రికెటర్ శ్రీ చరణి కి ఘన స్వాగతం



**విజయవాడ, పెన్ సత్తా, నవంబర్ 07**: భారత క్రికెటర్ శ్రీ చరణి శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమెకు రాష్ట్ర మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాప్ అధికారులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఏ సి ఏ అధ్యక్షులు కేశినేని శివనాద్, కర్యదర్శి సానా సతీష్ బాబు, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, చైర్మన్ రవి నాయుడు లు కలిసి శ్రీ చరణి కి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో పండగ వాతావరణంలో విద్యార్థులు, యువకులు, క్రికెట్ అభిమానుల నుండి శ్రీ చరణి కి ఘన స్వాగతం లభించింది. మహిళా వన్డే వరల్డ్ కప్ లో విశ్వవిజేతగా నిలిచిన టీ మిండియా జట్టుకు శ్రీ చరణి ప్రాతినిధ్యం వహించి సత్తా చాటిన విషయం తెలిసిందే.

## వందేమాతరం గేయం స్ఫూర్తి వర్ధిల్లాలి.

● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.

● ఘనంగా 150 ఏళ్ల 'వందేమాతరం' సంస్మరణోత్సవం.



**మైలవరం, పెన్ సత్తా, నవంబర్ 07:** బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ రాసిన వందేమాతరం, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణనిచ్చిన ఓ అగ్నిగీతమని, ఈ జాతీయ గీతం దేశ భక్తిని, ఏకత్వాన్ని, త్యాగస్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని, వందేమాతరం గేయం స్ఫూర్తి ప్రజల్లో నిత్యం పరిఢవిల్లాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండిన సందర్భంగా మైలవరం లోని శాసనసభ్యుని కార్యాలయంలో బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు చేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మన జాతీయ గేయం వందే మాతరాన్ని 1875 నవంబరు 7 న అక్షయ నవమి శుభవేళ బంకించంద్ర ఛటర్జీ రచించారు. మాతృ భూమిని కీర్తించే ఈ గేయం దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అని, అనతికాలం లోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు. మనకు స్వాతంత్ర్యం తెచ్చిన వీర స్వహుతుల త్యాగాలను స్మరించుకునేందుకు, ఈ గీతం పవిత్రతను మరింతగా పూజించేందుకు ఈ 150 ఏళ్ల సంస్మరణోత్సవం ఎంతో ముఖ్యమన్నారు. భరతమాతకు వందనం చేసే ఈ గీతం, దేశ నిర్మాణంలో ప్రతి భారతీయుడికి నూతనోత్సాహం నింపాలని ఆకాంక్షించారు. వందేమాతరం అనేది కేవలం ఒక నినాదం కాదు, మన భారతీయుల ఔన్నత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహన రావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వర్ - బెంగళూరు ఎక్స్‌ప్రెస్ కి అనకాపల్లిలో హాల్ట్



**అనకాపల్లి, పెన్ సత్తా, నవంబర్ 07:** పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ కృషి ఫలితం భువనేశ్వర్ - బెంగళూరు ఎక్స్‌ప్రెస్ కి అనకాపల్లిలో హాల్ట్. దక్షిణ రైల్వే ప్రకటించిన పండుగ ప్రత్యేక రైళ్లకు అదనపు హాల్ట్ లు ఇవ్వాలనే అంశం పై రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా. సి.ఎం. రమేష్ రైల్వే ఉన్నతాధికారులకు చేసిన వినతి మేరకు అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో భువనేశ్వర్ - బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ మంజూరైనట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. భువనేశ్వర్ - బెంగళూరు, భువనేశ్వర్ - యశ్వవంత్‌పూర్, భువనేశ్వర్ - చెన్నై ప్రత్యేక రైళ్లు ఇప్పుడు అనకాపల్లి, నర్సాపురం, మార్కాపురం రోడ్ స్టేషన్లలో ఆగనున్నాయని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో అనకాపల్లి ఎంపీ కి చేసిన వినతులను పరిగణన లోకి తీసుకుని, జిల్లా ప్రజల అవసరాలను గుర్తించి రైల్వే శాఖతో నిరంతరంగా చర్చలు జరిపి హాల్ట్ కోసం కృషి చేసిన ఎంపీ సి.ఎం. రమేష్ కి కూటమి నాయకులు, స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా దర్బారుకు అనుహ్యస్పందన వసంత





**మైలవరం, పెన్ సత్తా, నవంబర్ 07:** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించిన ప్రజాదర్బారు కు అనుహ్యస్పందన లభించిందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. మైలవరం పట్టణం లోని శాసనసభ్యుని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారులో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. నాలుగు గంటలకు పైగా నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ
ప్రజాదర్బార్ వేదికలో అన్నిశాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఇక్కడకు వచ్చే సమస్యలను నెల రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలకు మొక్కుబడిగా కాకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం లభించాలని అన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడి కక్కడ బాధ్యతతో పని చేయాలన్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెడుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంభందించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. వాటిలో సమస్య తీవ్రతను బట్టి వెంటనే పరిష్కరించే అవకాశం ఉన్నవాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిధుల మంజూరుతో ముడిపడిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. మరికొన్ని సమస్యల పై సమగ్రంగా విచారించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు రాగానే ఇళ్లస్థలాల మంజూరు చర్యలు తీసుకుంటామని చెప్పారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహన రావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయాన్ని ప్రతి ఒక్కరూ ఆలపించాలి పవన్

వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి



**మంగళగిరి, పెన్ సత్తా, నవంబర్ 07:** వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి అయింది, స్వాతంత్ర్య పోరాటంలో రణనినాదంగా నిలిచిందని కొనియాడిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం దేశానికి స్ఫూర్తి నిచ్చిందని వెల్లడి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గుర్తు చేసిన డిప్యూటీ సీఎం. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటి పై నడిపించిన 'వందేమాతరం' గేయం స్ఫూర్తి ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ చారిత్రక గేయం రచించి శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీనిని ఆలపించాలని ఆయన పిలుపునిచ్చారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం, కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య పోరాటంలో ఒక రణనినాదంలా పనిచేసిందని పవన్ కొనియాడారు. సమర యోధులకు మనోబలాన్ని, దేశ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని అందించిందని గుర్తు చేశారు. ఈ గేయం ప్రాముఖ్యతను, దాని ఘన చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని సజీవంగా నిలుపుకుందాం అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ప్రజా గ్రీవెన్స్ కు ప్రజల నుంచి అనుహ్యస్పందన.





- ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపండి.
- ప్రభుత్వ కార్యాలయం చుట్టూ అర్జీదారులను తిప్పుకోవద్దు.
- ప్రజా గ్రీవెన్స్ ను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవ్.

**పుట్టపర్తి, పెన్ సత్తా, నవంబర్ 07:** పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు పదుల సంఖ్యలో ప్రజలు హాజరైన ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కి అర్జీలు అందించారు. ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలివచ్చారు. రెవిన్యూ, విద్యుత్, నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని ఎక్కువ మంది విన్నవించుకున్నారు. ఇందులో ఎక్కువుగా రెవిన్యూ పరంగా అన్నదమ్ముల ఆస్తి వివాదాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ఆదేశించారు. ఒకే సమస్య పై అర్జీదారుడు పదే పదే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవడం మంచిది కాదని, ఎందుకు పరిష్కారం కాలేదో వాటికి వాస్తవ కారణాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కానీ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని తక్షణం ఆ సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజా గ్రీవెన్స్ సమస్యల పై నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి అధికారులతో మాట్లాడి వాటికి పరిష్కార మార్గం చూపారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నెలలో ప్రతి శు క్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన సమస్యల పై అధికారులు తక్షణమే వాటికి పరిష్కారం చూపాలని కోరారు. రెవిన్యూ పరంగా ఎక్కువగా ఆస్తి విషయాల్లో సమస్యలు ఉన్నాయని వీటిని అన్నదమ్ములు కూర్చొని శాంతియుతంగా పరిష్కరించుకుంటే వాటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రజలు ఇచ్చిన అర్జీలను అధికారులు తక్షణమే ఆన్లైన్ చేసి వారం లోపు సంబంధిత అర్జీదారునికి పరిష్కారం అయిందో లేదో తగు వివరాలు వెల్లడించాలని సూచించారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మండల పార్టీ కన్వీనర్లు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.
పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం శు క్రవారం విచ్చేశారు. ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన స్వచ్ఛ ఆంధ్ర మిషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ కు ఎమ్మెల్యే పల్లె సింధురా రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా భగవాన్ సత్య సాయి బాబా చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సత్కరించారు. అనంతరం అక్కడి నుంచి పుట్టపర్తి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వచ్చంద్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ డిఈ నరసింహామూర్తి లు పనులను పరిశీలించారు. కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న కూరగాయల మార్కెట్ సంత మార్కెట్ వద్ద స్వచ్ఛంద కార్పొరేషన్ నిధులతో మరుగుదొడ్లు మంజూరు చేస్తామని కొమ్మారెడ్డి పట్టాబి రామ్ హామీ ఇచ్చారు. అలాగే కూరగాయల వెస్ట్, చెత్త ను సేంద్రియ ఎరువులు తయారుచేసే కేంద్రాన్ని మంజూరు చేస్తామని తెలిపారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి మున్సిపాలిటీలో పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కాంత్ కుమార్ కు సూచించారు . పుట్టపర్తి అభివృద్ధికి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు మంజూరుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు బోయ రామాంజనేయులు, సామ కోటి ఆదినారాయణ గంగాధర్ నాయుడు, మండల కన్వీనర్లు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, సింగల్ విండో అధ్యక్షులు విజయ్ కుమార్, గోపాల్ రెడ్డి, కన్వీనర్లు జయచంద్ర, మల్లి రెడ్డి, రామకృష్ణ, మైలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వంశీ కృష్ణ





**విశాకపట్నం, పెన్ సత్తా, నవంబర్ 07:** దక్షిణ నియోజకవర్గ 36 వ వార్డు సున్నపు వీధి ఏరియా నందు 90 లక్షల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం
కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాస్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, స్థానిక కార్పొరేటర్ మాసిపోగు మేరీ జాన్స్ రాజు. 19.83 లక్షల జీవీఎంసీ నిధులతో పోలమాంబ దేవాలయం సమీపం లోని రంగిరాజు వీధిలో అంతర్గత సీసీ రోడ్లు %ం% సీసీ డ్రెయిన్ ల నిర్మాణం,
బాపూజీ కొండ ప్రాంతంలో 11.40లక్షల జీవీఎంసీ నిధులతో ఎంఎస్ మెట్లు, సిసి రోడ్డు %ం% డ్రెయిన్ల నిర్మాణం, మంతావారి వీధి వద్ద 19.97 లక్షల జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు %ం% డ్రెయిన్ల నిర్మాణం, గొడారి గోతులు ప్రాంతంలో 19 లక్షల జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, ఆసిపాపవారి వీధి ప్రాంతంలో 19.90 లక్షల సిసి రోడ్లు, సిసి డ్రెయిన్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసారు. దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేయర్ పీలా శ్రీనివాస్ సమక్షంలో 36 వ వార్డు సున్నపు వీధి ఏరియా నందు 90 లక్షల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా పాలన చేపడుతుందని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం రోడ్లు, డ్రైనేజీ, వాటర్ కు సంబంధించిన వర్క్స్ తో పాటు నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు నియోజవర్గ పరిధిలో జరుగుతున్నాయని తెలియజేశారు. అతి తక్కువ కాలంలో దక్షిణ నియోజకవర్గాన్ని ఒక అద్భుతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో సహకరించిన మేయర్ కి అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఈ ఈ వెంకటేశ్వరరావు, ఎ ఈ షమీమ్, కూటమి సీనియర్ నాయకులు కేదారి లక్ష్మీ, రాజ్ కుమార్, గణపతి, గుడివాడ శ్రీను, రామిరెడ్డి, మధు, శంకర్, కూటమి వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, మున్నా, పెద్దలు నరసింహాచారి, స్థానిక జనసేన, టిడిపి, బిజెపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 150 సంవత్సరాలు పూర్తయిన వందే మాతరం




**అనకాపల్లి, పెన్ సత్తా, నవంబర్ 07:** భారతదేశ జాతీయ గీతం వందేమాతరం ను బకించంద్ చటర్జీ రచించి నేటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో నిర్వహించిన వేడుకలలో బిజెపి పట్టణ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్వారపురెడ్డి పరమేష్ మాట్లాడుతూ వందేమాతర గీతాన్ని 1875 వ సంవత్సరంలో భకించంద్ చటర్జి రచించారని భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో దేశభక్తి ని పెంచడంలో ఈ గీతం ఎంతో కీలక పాత్ర పోషించిందని అన్నారు. కళాశాలకు చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ గేయాన్ని అనేక సార్లు నిషేధించినప్పటికీ దేశ ప్రజలలో నిరంతరం స్ఫూర్తిని రగిలిస్తూ దేశ స్వాతంత్రానికి ఒక దిక్సూచిలా నడిచిందని అన్నారు. ఈ గేయానికి సంగీతాన్ని సమకూర్చి ప్రజలందరూ పాడుకునే విధంగా వాడుక లోకి తీసుకువచ్చిన ఘనత రవీంద్రనాద్ టాగూర్ కి దక్కుతుందన్నారు. అంతటి మహోన్నతమైన పూర్తి గేయాన్ని నేర్చుకొని ప్రజలందరూ గుర్తు పెట్టుకుని ప్రతిరోజు పటిస్తూ ఉండాలన్నారు. అలా 1947 లో భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించు కోవడం జరిగిందని ఆనాటి స్వాతంత్ర్యాన్ని మనం ఈనాటికి అనుభవిస్తున్నామని అన్నారు. మన దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా నిరంతరం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. దేశాన్ని ప్రపంచం లోనే అభివృద్ధి చెందిన దేశముగా నిలపడానికి ఆయన అనేక సంస్కరణలను చేపట్టి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. దేశ భక్తి యొక్క స్ఫూర్తిని విద్యార్థులలో పెంపొందించాలని ఉద్దేశంతో నరేంద్ర మోదీ ఈ రోజు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అదే విధంగా విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించే విధంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లను ఏర్పాటు చేసి వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, వాటిలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, ఎం జె పి కొండలరావు, జి భానుమతి, స్వరూప్, కళాశాల ప్రిన్సిపల్ కే రమేష్, అధ్యాపకులు ఎస్ఆర్ జమీర్, యు నాగేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులు ప్రభుత్వం ఇచ్చిన పునరావాస కాలనీ లో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



● జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సూచన

**నక్కపల్లి, పెన్ సత్తా, నవంబర్ 07 :**నక్కపల్లి మండలంలో అర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ కు భూములిచ్చి ప్రభుత్వం ద్వారా పరిహారం పొందిన నిర్వాసితులు ఈ నెల 14లోగా ఇళ్ళు కాళీ చేయాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. శుక్రవారం నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం లో ఆర్డీఓ వి వి రమణ, తహసీల్దార్ నరసింహామూర్తి లతో కలసి అమలాపురం, చందనాడ, మూలపర, డి ఎల్ పురం గ్రామాల కొంతమంది నాయకులతో గ్రామాల వారీగా విడి విడి గా చర్చించారు. ఈ కార్యక్రమానికి మీడియాకు అనుమతి ఇవ్వకపోవడం తో కలెక్టర్ సమావేశంలో పాల్గొన్న నిర్వాసితులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.భూ నిర్వాసితులతో ఈ నెల 14,15 తేదీల్లో నక్కపల్లి మండలంలో ఏర్పాటు కాబోయే స్టీల్ ప్లాంట్ శంఖుస్థాపన సమయానికి ఎంతమంది ఇల్లు ఖాళీ చేసి పునరావాస కాలనీలో ఇల్లు నిర్మించుకుంటారని అడిగారన్నారు. గృహ నిర్మాణానికి కావలసిన సిమెంట్, ఇనుము ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని కోరామ్మన్నారు. నిర్మాణానికి కావలసిన మెటీరియల్ హోల్ సేల్ ధరలకే ఇప్పిస్తామని, రవాణా ఖర్చులు లేకుండా అందజేసేందుకు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ చెప్పారన్నారు. మెటీరియల్ ఖర్చులో 60 శాతం ప్రభుత్వం, 40 శాతం లబ్ధిదారులు పెట్టుకుంటారని ఆవిధంగా ఏర్పాటు చేయాలని కోరారు. నిర్వాసితులు సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కరించలేదని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని నిర్వాసిత కుటుంబాల్లో పెళ్లిళ్లు అయినా ఆడవారికి ప్యాకేజీ ఇంకా ఇవ్వలేదని ఈ సమస్య లు ముందు పరిస్కారించాలని ఆమెకు తెలిపామన్నారు. ఇవన్నీ పరిస్కారించి ఇళ్ళు నిర్మాణానికి ఒక ఏడాది సమయం ఇవ్వాలని, బోది గల్లం వద్ద ఇచ్చిన పునరావాస కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, డ్రింకింగ్ వాటర్, పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కలెక్టరకు వివరించామన్నారు. ఒక ఇళు ్ళ నిర్మాణానికి సుమారు ఆరు నెలల సమయం పడుతుందని అంతవరకు ఇళ్ళు ఖాళీ చేయలేమని కలెక్టరకు వివరించామని గింజాల లక్ష్మణరావు, సూరకాసుల గోవిందు, తల్లా భార్గవ్, తిరుపతిరావు తదితరులు చెప్పారు.

# రెండవ బ్యాచ్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభ

**విజయవాడ, పెన్ సత్తా, నవంబర్ 07:** సీపెట్ విజయవాడలో రెండవ బ్యాచ్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభ.

ఎన్టీపీసీ సింహాద్రి మద్దతుతో నిర్వహించబడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం యొక్క రెండవ బ్యాచ్ 2025 నవంబర్ 7 న విజయవాడ లోని సీపెట్ లో ప్రారంభించబడింది. 30 మంది యువతతో కూడిన కొత్త బ్యాచ్ ను మెషిన్ ఆపరేటర్ – ఇంజెక్షన్ మోల్డింగ్ లో శిక్షణ కోసం ఎంపిక చేసారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో లబ్ధిదారులకు శిక్షణ కిట్ లు, స్టైపెండ్ లను పంపిణీ చేశారు, నైపుణ్యాభివృద్ధి వైపు వారి ప్రయాణానికి మరింత మద్దతు ఇచ్చారు. 2022–23 నుండి, దాని సిఎస్సార్ కార్యక్రమం కింద, ఎన్టీపీసి సింహాద్రి మెషిన్ ఆపరేటర్–ఇంజెక్షన్ మోల్డింగ్, ప్లాస్టిక్ ప్రాసెసింగ్‌లో ఆరు నెలల నివాస శిక్షణా కార్యక్రమాలను అందించడానికి మెస్సర్స్ సీపెట్ విజయవాడ తో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ కార్యక్రమం శిక్షణ పొందిన యువతకు 100% ప్లేస్ మెంట్ ను విజయవంతంగా నిర్ధారించింది, ఇది దాని ప్రభావవంతమైన శిక్షణ నమూనా, పరిశ్రమ ఔచిత్యానికి




నిదర్శనం. సీపెట్ విజయవాడ జాయింట్ డైరెక్టర్ శేఖర్, పిఏపి గ్రామాల నుండి యువతకు సాధికారత కల్పించడంలో ఎన్టీపీసి సింహాద్రి యొక్క సిఎస్సార్ ప్రయత్నాలను ప్రశంసించారు, నైపుణ్యాలను పెంపొందించడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి అందించిన సమగ్ర మద్దతును ప్రశంసించారు.

ఇటువంటి కార్యక్రమాల ద్వారా, ఎన్టీపీసి విశాఖపట్నం ప్రాంతంలో యువత సాధికారత, స్థిరమైన జీవనోపాధిని పెంపొందించడానికి అర్థవంతంగా దోహదపడుతూనే ఉందన్నారు.

# ఘనంగా ఎన్టీపీసీ సింహాద్రి 51 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుక



**పరవాడ, పెన్ సత్తా, నవంబర్ 07:** ఎన్టీపీసీ సింహాద్రి 2025 నవంబర్ 7 న పరిపాలనా భవన ప్రాంగణంలో 51వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. నోయిడా లోని ఏఓసీ కాంప్లెక్స్ నుండి రైజింగ్ డే ఈవెంట్ యొక్క ప్రత్యక్ష ప్రదర్శనతో ఈ వేడుక ప్రారంభమైంది. శుక్రవారం ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, అయన తన ప్రసంగంలో ఎన్టీపీసీ యొక్క అద్భుతమైన ప్రయాణం, భవిష్యత్తు ఆకాంక్షలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీపీసీ సింహాద్రిలో సమీర్ శర్మ, ఈడి %ఊ% హెూప్ ఎన్టీపీసి జెండాను ఆవిష్కరించారు, తరువాత ఎన్టీపీసి పాటను పాడారు. అనంతరం శర్మ తన ప్రసంగంలో ఎన్టీపీసి యొక్క 51 సంవత్సరాల శ్రేష్ఠత, ఆవిష్కరణల వారసత్వాన్ని గురించి హైలైట్ చేశారు. సంస్థ విజయాన్ని రూపొందించిన సమిష్టి ప్రయత్నాలను ప్రశంసించారు. వేడుకలలో భాగంగా, కేక్ కట్ కార్యక్రమం జరిగింది, తరువాత వందేమాతరం 150 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురించి సిబ్బంది సామూహికంగా పాడారు. సీనియర్ అధికారులు, విభాగ అధిపతులు, ఉద్యోగులు సంఘాలు, సంక్షేమ సంస్థల సభ్యుల సమక్షంలో శర్మ ఎన్టీపీసి రంగుల బెలూన్లను విడుదల చేయడంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రంలో ముందుగా ఉదయం, దీపాంజలి నగర్ టౌన్‌షిప్‌లో సామూహిక చెట్ల పెంపకం కార్యక్రమం నిర్వహించబడింది, దీనిలో ఉద్యోగులు, వారి కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొని 4,850 కి పైగా మొక్కలను నాటారు, ఇది సింహాద్రి స్థిరత్వం హరిత చొరవల పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించింది.

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక





**విశాఖపట్నం, పెన్ సత్తా, నవంబర్ 07:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ జిల్లా అధ్యక్షులు ఎం. ఎన్.హరేంధీర ప్రసాద్, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా చీఫ్ కమిషనర్ ఎన్. ప్రేమ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి వారికి ఫ్లాగ్ డే స్టికర్స్ అతికించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసరి వేణు గోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ మారుతి హరీష్ కుమార్, జిల్లా కమిషనర్ రోవర్స్ సి హచ్ దేశాయ్, జిల్లా సహాయ కార్యదర్శి జి. సంధ్య రాణి, ఎ ఎస్ ఓ సి అహమద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతీయ క్రీడ హాకీ కి శతాబ్దం

● సంబరాల్లో నక్కపల్లి హాకీ క్రీడాభిమానులు
● సందడిగా క్రీడా మైదానం





**నక్కపల్లి, పెన్ సత్తా నవంబర్ 07 :** భారత దేశ జాతీయ క్రీడ హాకీ కి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హాకీ క్రీడాకారులు శుక్రవారం భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రం నక్కపల్లి హై స్కూల్ ప్రాంగణం లో ఉన్న స్పోర్ట్స్ ఆథారటీ అనకాపల్లి జిల్లా అధికారి పి. శైలజ ఆధ్వర్యంలో హాకీ టర్ఫ్ క్రీడా మైదానంలో హెచ్ ఎం విజయ, కోచ్ రాంబాబు సమక్షంలో ముందుగా కేక్ కట్ చేసి క్రీడాకారులు కు స్వీట్ పంచారు. అనంతరం నక్కపల్లి వీదుల్లో జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై అని నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బి యస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ,రామచంద్ర రావు రంజిత్, నానాజీ,పిడి నీరజ, ధనలక్ష్మి, తదితరులు క్రీడాకారులు కు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా స్థాయి స్కిల్ పోటీల్లో ప్రధమ స్థానంలో వేంపాడు హైస్కూల్ విద్యార్థులు

● రాష్ట్ర స్థాయికి ఎంపికైన సూపర్ మార్కెట్ నమూనా





**నక్కపల్లి, పెన్ సత్తా, నవంబర్ 07 :**జిల్లా స్థాయి స్కిల్ పోటీల్లో వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

శుక్రవారం సబ్బవరం లోని జి ఎస్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన జిల్లా స్థాయి స్కిల్ పోటీల్లో జిల్లాలో 68 పాఠశాలలో 117 ట్రేడ్లలో వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న బాల బాలికలు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఈ పోటీల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపాడు రిటైల్ మార్కెటింగ్ విభాగం విద్యార్థులు సుష్మ నాగవిజయ,రమ్య ,భవిత, దుర్గాప్రసాద్, శివ దత్త తయారు చేసిన సూపర్ మార్కెట్ మోడల్ జిల్లా స్థాయిలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో ఈశ్వర్ లోహిత్, ఫణి కుమార్ తయారుచేసిన స్మార్ట్ హెూం మోడల్ కు, ఆటోమోటివ్ విద్యార్థులు అభిషేక్ ,నాగ కృష్ణ, చరణ్ తేజ తయారు చేసిన కార్ పెడల్ మెకానిజం మోడళ్ల లో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం లో నిలిచారు.జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న రిటైల్ మార్కెటింగ్ మోడల్ అయిన సూపర్ మార్కెట్ నమూనా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందున పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల్ని, ఒకేషనల్ ఉపాధ్యాయులైన మహేశ్వరి ,గంగాధర్ ,విజయ్ కృప లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 14న జరగనున్నాయని ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గుంటారని వారు తెలిపారు.

# ఉపకార వేతనాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**అనకాపల్లి, పెన్ సత్తా, నవంబరు 07:** కేంద్ర ప్రభుత్వం ఉపకారవేతనముల మంజూరు కొరకు 2025–26 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారిణి కె. శ్రీదేవి తెలిపారు. ఆమె ఒక ప్రకటన విడుదలచేస్తూ నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (పీ.ఎం. యశస్వీ ) నందు అనకాపల్లి జిల్లా లోని అన్ని మండలాల పాఠశాల, కళాశాలలో 9 వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బీ.సీ.ఈ బీ.సీ. మరియు డి.ఎన్.టి. (సంచార జాతులు) విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వారి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు ధరఖాస్తు చేసుకొనేటప్పుడు తమ గత సంవత్సరపు మార్కులు జాబితా, విద్యార్థి బ్యాంక్ ఖాతా వివరములు, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే ఎంపిక చేయబడిన పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులని కావున అర్హులైన విద్యార్థులు సంబంధిత పాఠశాల, కళాశాల ద్వారా ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. సంబంధిత సమాచారం కొరకు డివిజన్ పరిధిలో సహాయ సంక్షేమాధికారుల కార్యాలయాలకు సంబంధించి (చోడవరం, నర్సీపట్నం 9989458416, ఎలమంచిలి, అనకాపల్లి 9701399963, నెంబర్లను సంప్రదించవచ్చు అని ఆమె తెలిపారు.

# వందేమాతరం'గీతం భారతీయుల్లో దేశభక్తిని, స్ఫూర్తిని రగిల్చింది.

● జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.





**విజయనగరం, పెన్ సత్తా, నవంబర్ 07:** వందేమాతరం గీతంకు 150సం.లు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో విజయనగరం పట్టణం కోట జంక్షను, పోలీసు సంక్షేమ పాఠశాల, పోలీసు పరేడ్ గ్రౌండులో సమైఖ్యంగా జాతీయ గీతాన్ని ఆలపించి, జాతీయ సమైఖ్యతను చాటి చెప్పారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి జిల్లా
ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై, జాతీయయోద్యంలో వందేమాతం గీతం భారతీయుల
మధ్య ఐక్యతను పెంచిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – భారతీయులను వందేమాతర గీతం సమైఖ్యపర్చిందన్నారు. భారత జాతీయోద్యంలో ఈ గీతం ఆలపించుట ద్వారా భారతీయుల మధ్య ఐక్యత, స్ఫూర్తిని రగిలించిందన్నారు. వందేమాతం గీతాన్ని భంకిం చంద్ర చటర్జీ 1875 లో రచించారని, ఆనంద్ మఠ్ అనే నవలలో ప్రచురించడం జరిగిందన్నారు. బెంగాల్ రాష్ట్ర విభజన సమయం లోను, భారత స్వాతంత్ర్య సంగ్రామం లోను వందేమాతర గీతం భారతీయుల్లో దేశభక్తిని పెంపొందించిందన్నారు. జాతీయ నాయకులు చేపట్టిన విదేశీ వస్తువుల బహిష్కరణ ఉద్యమంలోను వందేమాతర గీతం భారతీయుల్లో ఉత్తేజాన్ని నింపి, స్వదేశీ వస్తువుల వినియోగం పెరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. వందేమాతం గీతానికి 150 సం.లు పూర్తయిన సందర్భంగా యువ తరాలకు గీతం ప్రాశస్త్యాన్ని వివరించి, భారతీయుల్లో జాతీయ సమైఖ్యతను పెంపొందించేందుకు మనమందరం ఒక్కటై గీతాన్ని ఆలపించడంతో భావి తరాల్లో దేశభక్తి భావం పెరుగుతుందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిఐలు ఆర్.వి.ఆర్.కే.చౌదరి, టి.శ్రీనివాసరావు, సిహెచ్.సూరి నాయుడు, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, టి.శ్రీనివాసరావు, పోలీసు సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ కళాశాలలు, పోలీసు సంక్షేమ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వందేమాతర గీతంను సమైఖ్యంగా ఆలపించారు.

# వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు దేశభక్తికి నాంది




**అనకాపల్లి, పెన్ సత్తా, నవంబర్ 07:** జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో వందేమాతరం గీతాలపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల పూర్తి వేడుకలు ఘనంగా నిరవించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల్లో అజేయ స్ఫూర్తిని నింపిన జాతీయ గేయం వందేమాతరం కు నేటితో 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. 1875 నవంబర్ 7 న మహాకవి బంకిం ఛంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం తొలిసారిగా ఆయన రచించిన ఆనంద్ మఠ్ నవలలో ప్రచురితమైంది. దేశభక్తిని పెంపొందించే ఈ గేయాన్ని స్మరించుకుంటూ, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు వందేమాతరం గీతాన్ని ఏక స్వరంతో ఆలపించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ తరపున పోలీసులు దేశభక్తి భావనతో సేవలందించాలని, ప్రజలు కూడా స్వాతంత్ర్య పోరాట చరిత్రను స్మరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు తో పాటు ఇన్స్పెక్టర్లు లక్ష్మి, రమేష్, ఎస్సైలు సురేష్ బాబు, గిరి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ గీతాన్ని ఆలపించిన డా. కామినేని శ్రీనివాస్








**కలిదిండి, పెన్ సత్తా, నవంబర్ 07:** భారతదేశ జాతీయ గీతం వందేమాతరం రచించిన 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలిదిండి మండలం కాళ్లపాలెం పంచాయితీ ఆరుతెగలపాడు గ్రామములో జాతీయ గీతాన్ని అందరితో కలిసి ఆలపించిన శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు వందేమాతరం గేయాన్ని రచించింది బంకించంద్ర ఛటర్జీ అన్నారు. అయన అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణాన్ని నినాదంగా ఆలపించటానికి రచించారు అని తెలిపారు. భారతీయులు అందరూ ఇలాంటి జాతీయ గీతాలను ఆలపిస్తూ ఆనాడు మన దేశం కోసం, మన భావి తరాల స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధులను మనం ఎల్లప్పుడూ స్మరించుకుంటు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాలకు విచ్చేసిన కామినేని ని పాఠశాల యాజమాన్యం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులలో కూటమి ప్రభుత్వం జోరు...



**అనకాపల్లి, పెన్ సత్తా, నవంబర్ 07:** కూటమి ప్రభుత్వంలో పట్టణం స్థానిక 83 వ డివిజన్ పరిధిలో గల వేల్పుల వీధిలో సీసీ రోడ్లు, కాలువలు పని సరవెగంగా సుమారు 20 లక్షల రూపాయలతో వేల్పులవీధి కాశీ విశ్వనాథ స్వామి గుడి ఎదురుగా గల రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. 83 వ. 82 వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ లు బొద్దపు ప్రసాద్, పోలారపు త్రినాధ్ రోడ్డు పనులను నాణ్యతను పర్యవేక్షించారు. ప్రజలకు సేవా చేయడంలొ కూటమి ప్రభుత్వం ముందుంటుందని. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. టిడిపి అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాల మేరకు రోడ్డు పనులను ప్రవేక్షణకు రావడం జరిగిందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పోలమేరా ఆనంద్ కుమార్, అయోధ్య వాసు, కొణతాల గణేష్, ఆకుల నానాజీ, ఎస్ భానుచందర్ (అఖి), షేక్ రియాజ్, నాగు, ప్రసన్న, జీవీఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు చేయూతనిస్తాం : యార్లగడ్డ






**గన్నవరం, పెన్ సత్తా, నవంబర్ 07 :** గన్నవరం నియోజకవర్గంలో చిరు వ్యాపారులకు అండగా ఉంటూ వారికి చేయూతనిస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండి వెంకట్రావు (నాని ), అడుసుమిల్లి నవీన్ ల ఆర్థిక సహకారంతో చిరు వ్యాపారులకు ఇద్దరికి టిఫిన్ బండ్లు, నలుగురికి కూరగాయలు విక్రయించుకునేందుకు తోపుడు బళ్ళు, ఒక ప్లాట్ ఫామ్ రిక్షా, వికలాంగులకు రెండు ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని మసీదు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి నమాజ్ లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని వినాయకుడి ఆలయానికి వెళ్లిన యార్లగడ్డ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక కమిటీ సభ్యులు ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి, అర్చకుడికి నివాసగృహం, వంటశాల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ముస్లిం సోదరులు ఏ అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా యార్లగడ్డ తెలిపారు. చిరు వ్యాపారులకు అండగా ఉండేందుకు తమ ప్రభుత్వం ఉదారంగ రుణాలు ఇస్తున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తోపుడుబల్ పై విక్రయాలు చేస్తున్న చిరు వ్యాపారులకు ఇబ్బందులు కలిగించవద్దని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, ఎంపీటీసీ సభ్యులు నల్లూరి రవికాంత్, టిడిపి నాయకులు బొప్పన హరికృష్ణ, కోనేరు నాని, కానూరు యుగంధర్, గరికపాటి రామ్మోహన్ రావు, అరవపల్లి రమేష్, ఆదాం షఫీ, ఫరీనా, సాదిక్, ఖయ్యూం నెక్కంటి శ్రీదేవి, నబిగాని కొండ, అద్దేపల్లి సాంబూ, కొల్ల ఆనంద్, కోనేరు సందీప్, జనసేన నాయకులు దుర్గారావు, బిజెపి నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

# పగిలిపోయిన ఏఐ బుడగ: 1.5 లక్షల ఉద్యోగాలు వుష్




**ఇంటర్నెట్ డెస్క్ :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా ఉన్న అమెరికాలో ప్రస్తుత పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. టెక్నాలజీ రంగంలో గత రెండేళ్లుగా విపరీతంగా పెరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆధారిత షేర్ల విలువలు ఇప్పుడు దారుణంగా పతనమవుతున్నాయి. మార్కెట్ వర్గాలు దీన్ని ఏఐ బుడగ పగలడంగా భావిస్తున్నాయి. ఈ పరిణామాలు రికార్డు స్థాయి ఉద్యోగాల తొలగింపుతో కలిసి అమెరికా ఆర్థిక అనిశ్చితిని పెంచి ప్రపంచ మార్కెట్ల పై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏఐ షేర్ల పతనం అమెరికన్ స్టాక్ మార్కెట్ లో ముఖ్యంగా నాస్ డాక్ ఇండెక్స్ లో నవంబర్ 6 న జరిగిన భారీ పతనం ఏఐ కంపెనీల భవిష్యత్తు పై నెలకొన్న అనుమానాలను బలపరుస్తోంది. గత 24 నెలల్లో చాలా ఏఐ సంబంధిత టెక్ కంపెనీల షేర్ల ధరలు వాటి వాస్తవ వృద్ధి కంటే చాలా వేగంగా పెరిగాయి. దీనినే అతి–విలువగా పేర్కొంటున్నారు. కొన్ని ప్రముఖ ఏఐ కంపెనీలు అంచనాలకు తగ్గట్టుగా మంచి త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ షేర్లు పడిపోతున్నాయి. ఎందు కంటే అధిక ధరల వద్ద కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లకు భవిష్యత్తులో ఈ కంపెనీలు ఆ విలువలకు తగిన రిటర్న్ ఇవ్వగలవనే నమ్మకం సన్నగిల్లింది. అంచనాలు, వాస్తవాల మధ్య పెరుగుతున్న అంతరం కారణంగానే పెట్టుబడి దారులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతున్నారు. మాంద్యం భయాలు, రికార్డు స్థాయి తొలగింపులు టెక్నాలజీ రంగం నుంచి రిటైల్, లాజిస్టిక్స్ వరకు అన్ని రంగాలలో భారీగా ఉద్యోగాలు తొలగించ బడుతున్నాయి. ఈ తొలగింపులు అమెరికన్ ఆర్థిక వ్యవస్థ మాంద్యం అంచున ఉందని సూచిస్తున్నాయి. అక్టోబర్ 2025 లో సుమారు 1.53 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోవడం అనేది గత 20 ఏళ్లలో అక్టోబర్ నెలలో జరిగిన అత్యధిక ఉద్యోగాల కోత. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 11 లక్షల ఉద్యోగాలు పోయాయి. ఒకవైపు ఆర్థిక అనిశ్చితి, పెరుగుతున్న వ్యయాల కారణంగా కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మరో వైపు ఏఐ, ఆటోమేషన్ టెక్నాలజీ ప్రవేశంతో మానవ వనరుల అవసరం తగ్గిపోతోంది. ఈ ప్రభావాల కారణంగా వేలాది మంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఆర్థిక వ్యవస్థ పై ఒత్తిడి మార్కెట్ల పతనానికి కేవలం ఏఐ షేర్ల భయాలు మాత్రమే కాక స్థూల ఆర్థిక అంశాలు కూడా కారణమవుతున్నాయి. అమెరికా పై ఉన్న అప్పు 38 ట్రిలియన్ డాలర్లకు పైగా చేరుకుంది. ఇది జీడీపీలో 324 శాతానికి సమానం. ఈ అప్పును నియంత్రించడంలో విఫలమైతే, భవిష్యత్తులో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉండటం, కంపెనీల రుణభారాన్ని పెంచి, వృద్ధిని అడ్డుకుంటుంది. ఆర్థిక సవాళ్లకు తోడు, అమెరికన్ రాజకీయాల్లో పెరుగుతున్న అనిశ్చిత వాతావరణం కూడా పెట్టుబడిదారుల సెంటి మెంట్ ను దెబ్బతీస్తోంది. ఆర్థిక వ్యవస్థ పై ఒత్తిడి మార్కెట్ల పతనానికి కేవలం ఏఐ షేర్ల భయాలు మాత్రమే కాక స్థూల ఆర్థిక అంశాలు కూడా కారణమవుతున్నాయి. అమెరికా పై ఉన్న అప్పు 38 ట్రిలియన్ డాలర్లకు పైగా చేరుకుంది. ఇది జీడీపీలో 324 శాతానికి సమానం. ఈ అప్పును నియంత్రించడంలో విఫలమైతే, భవిష్యత్తులో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉండటం, కంపెనీల రుణభారాన్ని పెంచి, వృద్ధిని అడ్డుకుంటుంది. ఆర్థిక సవాళ్లకు తోడు, అమెరికన్ రాజకీయాల్లో పెరుగుతున్న అనిశ్చిత వాతావరణం కూడా పెట్టుబడిదారుల సెంటి మెంట్ ను దెబ్బతీస్తోంది.

## అంతరిక్షంలో వంట చేశారు..స్పేస్ స్టేషన్ లో చికెన్ వండిన చైనా వ్యోమగాములు..



అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయం.. అంతరిక్షంలో ఇప్పటివరకు నిల్వ ఉంచిన ప్రత్యేక పదార్థాలను మాత్రమే వ్యోమగాములు తినేవారు. ఇకనుంచి వండిన పదార్థాలు కూడా తినొచ్చని చైనా ఆస్ట్రోనాట్స్ నిరూపించారు. స్పేస్ స్టేషన్? లో చికెన్? వింగ్? వండుకొని తింటున్న వీడియో బాగా వైరల్? అవుతోంది.. ఈ వీడియోను స్వయంగా చైనా రాష్ట్ర మీడియ షేర్? చేసింది. చైనా తన టియాంగాంగ్ స్పేస్? స్టేషన్? లో మొట్టమొదటి బార్బెక్యూ ఓవెన్‌ను ప్రవేశపెట్టడం ద్వారా అంతరిక్ష యాత్రను సరికొత్త స్థాయికి తీసుకెళ్లింది. చైనా రాష్ట్ర మీడియా షేర్ చేసిన వైరల్ వీడియోలో.. వ్యోమగాములు కక్ష్యలో కోడి రెక్కలను కాల్చడం కనిపిస్తుంది.. ఇది అంతరిక్షంలో మనుషుల జీవన పరిణామంలో మైలురాయి అని చెప్పొచ్చు. జీరో గురుత్వాకర్షణ శక్తిలో కూడా పనిచేసే ఓవెన్? ను టియాంగాంగ్? స్పేస్? స్టేషన్? కు పంపింది చైనా.. దీనిని షెంజౌ-21 రూపొందించి అంతరిక్ష నౌక స్టేషన్‌కు అందించింది. వ్యోమగాములు దశాబ్దాలుగా ఆధారపడిన సాధారణ రీహీట్ చేసిన లేదా ఫ్రీజ్-ఎండిన ఆహారానికి బదులుగా చికెన్ వింగ్స్ ,స్టీక్‌తో సహా తాజాగా కాల్చిన ఆహారాన్ని అంతరిక్షంలోనే తయారు చేసుకునేందేకు ఉపయోగపడుతుంది.

ఈ వినూత్న ప్రయోగం.. చైనా అంతరిక్ష కార్యక్రమాల్లో ఒక ముఖ్యమైన అడుగు అని చెప్పొచ్చు. దీర్ఘకాలిక మిషన్ల సమయంలో వ్యోమగాముల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఇదొక భాగం. షెంజౌ-20 ,షెంజౌ-21 రెండింటి నుంచి సిబ్బంది ఈ ప్రయోగంలో పాల్గొన్నారు. పరీక్ష విజయవంతం కావడంతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

## క్రెడిట్ కార్డు తెగ గీకేస్తున్నారు.. ఆల్ టైం రికార్డు.. ఒక్క నెలలో 2.17లక్షల కోట్ల వినియోగం




దేశంలో క్రెడిట్ కార్డు ట్రాన్సాక్షన్స్ ఆల్ టైం రికార్డు స్థాయికి చేరాయి. గత ఐదేళ్లలో ఎప్పుడు లేనంతగా క్రెడిట్ కార్డుల ద్వారా లావాదేవీలు భారీ గా పెరిగాయి.బ్యాంకుల పండుగ ఆఫర్లు, పండుగ సీజన్ ఖర్చు ,GST తగ్గింపు, కొత్త కార్డుల జారీ కారణంగా క్రెడిట్ కార్డులకు డిమాండ్ పెరిగిందని రిపోర్టులు చెబుతున్నాయి. సెప్టెంబర్ నెలలో ప్రవేట్? రంగ బ్యాంకులు జారీ చేసిన క్రెడిట్ కార్డులు మార్కెట్లో 74.2 శాతం వినియోగించాయి. అయితే గతం కంటే సెప్టెంబర్ నెలలో వాటి వినియోగం తగ్గింది. మరో వైపు ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ వాటాను పెంచుకున్నాయి. 18.4 శాతం నుంచి 21.2 శాతానికి ప్రభుత్వ రంగ బ్యాంకుల క్రెడిట్? కార్డు వినియోగం పెరిగింది.

రిపోర్టుల ప్రకారం..మొత్తం క్రెడిట్ కార్డుల సంఖ్య సెప్టెంబర్ 2024లో 10.6 కోట్లు ఉండగా సెప్టెంబర్ 2025లో 11.3 కోట్లకు పెరిగింది. ఇది క్రమంగా క్రెడిట్ కార్డుల వినియోగం పెరుగుతుంది అని చెప్పేందుకు ఉదాహరణ.

సెప్టెంబర్ నెలలో ప్రైవేట్ రంగ బ్యాంకుల క్రెడిట్ కార్డు సగటు ఖర్చు రూ.20వేల 011 లు ఉండగా.. ఇది ఏడాదిలో 3.0 శాతం పెరుగుదల. దీనికి విరుద్ధంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు లు క్రెడిట్‌కార్డుల అత్యధిక వినియోగం30 శాతం పెరిగింది. సగటున ఒక్క కార్డుపై ఖర్చు రూ. 16వేల 927 కు పెరిగింది. అయితే మొత్తం రిటైల్ రుణాలలో క్రెడిట్ కార్డ్ బకాయిల వాటా సెప్టెంబర్ 2025లో 4.5 శాతానికి తగ్గింది.ఇది గత సంవత్సరం ఇది 4.9 శాతంగా ఉంది. ఇతర రిటైల్ విభాగాలు విస్తరించినప్పటికీ క్రెడిట్ కార్డ్ బకాయిలలో సాపేక్ష మందగమనాన్ని సూచిస్తుంది.2025 ఆగస్టు నాటికి మొత్తం క్రెడిట్ కార్డ్ బకాయిలు రూ.2.82 లక్షల కోట్లు. ఆగస్టు 2025లో రూ.2.89 లక్షల కోట్లు. సెప్టెంబర్ 2024లో రూ.2.72 లక్షల కోట్లు. అంటే సంవత్సరానికి 3.7 శాతం పెరిగింది. మొత్తం రిటైల్ రుణాలలో క్రెడిట్ కార్డ్ బకాయిల వాటా సెప్టెంబర్ 2025లో 40 బేసిస్ పాయింట్లు తగ్గి 4.5 శాతానికి చేరుకుంది. ఇది అంతకు ముందు సంవత్సరం 4.9 శాతంగా ఉందని రిపోర్టులు చెబుతున్నాయి.

# రోజూ ఒక చెంచాడు ఉసిరి పొడితో.. ఊహించని మార్పులు

## మధుమేహం, రక్తపోటు నియంత్రణకు మేలు

## గుండె జబ్బుల నివారణ

## జుట్టు నెరిసిపోయే సమస్యకు పరిష్కారం

## వ్యాధి నిరోధక శక్తి బలోపేతం



ఆరోగ్యంగా ఉండాలని ఎవరికి ఉండదు చెప్పండి..? కానీ, ఆరోగ్యం కావాలంటే తీసుకునే ఆహారం సరైనదిగా ఉండాలి. అన్ని పోషకాలు అందినప్పుడు వ్యాధులపై పోరాడే సామర్థ్యం మన శరీర రోగ నిరోధక వ్యవస్థకు ఉంటుంది. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ అన్నవి వ్యాధి నిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. మరి విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభించే ఉసిరి (ఇండియన్ గూస్ బెర్రీ/ఆమ్ల)కి మనం ఎంతో ప్రాధాన్యం ఇవ్వాలి. రోజూ ఒక చెంచాడు ఉసిరి పొడిని తీసుకుంటే చాలు ఆ రోజుకి కావాల్సినంత విటమిన్ సీ శరీరానికి అందుతుంది. ఆ తర్వాత జరిగే మార్పులు కచ్చితంగా కనిపిస్తాయి. ఉసిరికి ఆయుర్వేదంలోనూ ఎంతో ప్రాశస్త్యం ఉంది. ఉదయం లేచిన తర్వాత గ్లాస్ వేడి నీటిలో (తాగేంత వేడి) ఒక చెంచాడు ఉసిరి పొడి వేసుకుని తాగాలన్నది వైద్యుల సూచన

**ప్రయోజనాలు..**

వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. దీంతో తరచూ ఇన్ఫెక్షన్ల బారిన పడడం ఉండదు. శరీరంలోని కణాలన్నింటినీ విటమిన్ సీ చురుగ్గా మారుస్తుంది. ముఖ్యంగా తరచూ జలుబు, అలర్జీలు కనిపించే వారికి ఉసిరి చాలా మంచిది.

జీర్ణానికి కూడా ఆమ్ల మేలు చేస్తుంది. జీర్ణరసాల విడుదలకు సాయపడుతుంది. దీంతో తిన్నది మంచిగా జీర్ణం కావడంతోపాటు, మలబద్ధకం కూడా ఉండదు. ఆమ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లమ్మేటరీ ప్రాపర్టీలు జీర్ణాశయం, పేగుల్లోని ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

గుండెకు కూడా ఇది మంచి చేస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ ను నిర్వీర్యం చేస్తాయి. గుండె జబ్బులకు కారణమయ్యే ఆక్సిడేటివ్ డ్యామేజ్ ను నిరోధిస్తుంది.

ఇక చర్మం, శిరోజాల ఆరోగ్యాన్ని ఉసిరి బలోపేతం చేస్తుంది. ముఖ్యంగా విటమిన్ సీ కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఈ కొల్లాజెన్ చర్మం, కేశ ఆరోగ్యానికి సాయపడుతుంది. జుట్టు నెరిసిపోవడాన్ని కూడా నివారిస్తుంది.ఉసిరి వల్ల మరో ప్రయోజనం బ్లడ్ షుగర్ ను కూడా నియంత్రణలో ఉంచుతుంది. కార్బోహైడ్రేట్ల మెకానిజంను క్రమబద్ధీకరించే గుణం ఉసిరికి ఉంది. అందుకే రోజూ ఉసిరి తీసుకుంటే మధుమేహం పెరగకుండా ఉంటుంది.

# నీరు తక్కువ తాగితే ప్రమాదమా? ఎక్కువ తాగితే ప్రాణాంతకమా?

## నీరు బాగా తగ్గినా, గణనీయంగా పెరిగినా ప్రమాదమే

## శరీర నీటి పరిమాణంలో సమతూకం అవసరం

## ఎన్నో ముఖ్యమైన జీవక్రియలకు నీరు కావాలి

నీరు తగినంత తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. మన శరీరాన్ని శుభ్రం చేయడంలో నీటి పాత్ర ఎంతో ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచుతూ, కణాలను జీవించి ఉంచేలా నీరు చేస్తుంది. అందుకే నీరు ప్రాణాధారం. ఆహారం లేకుండా కొన్ని రోజులు జీవించొచ్చేమో కానీ, నీరు లేకుండా 100 గంటలకు మించి జీవించి ఉండడం కష్టం.

అయితే, నీరు ఎక్కువైనా, తక్కువైనా కొన్ని రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వీటిల్లో ఏ చర్య ఎక్కువ ప్రమాదకరం? ఇటీవలే ఇండియానాకు చెందిన 35 ఏళ్ల మహిళ అధిక పరిమాణంలో నీటిని తాగడం వల్ల మరణించడంతో దీనిపై చర్చ నడుస్తోంది. వాటర్ ఇన్ టాక్సికేషన్ వల్ల ఆమె మరణించినట్టు వైద్యులు ప్రకటించారు. స్వల్ప సమయంలోనే అతిగా నీరు తాగడం వల్ల ఈ పరిస్థితి ఎదురవుతుంది. ఒకవైపు డీహైడ్రేషన్ (నీటి పరిమాణం తగ్గడం) అయినా, ఓవర్ హైడ్రేషన్ (అధిక నీరుతో) అయినా శరీరంలో ద్రవ పరమైన బ్యాలన్స్ తప్పడం వల్ల వచ్చేవే. ఈ రెండింటినీ సకాలంలో చికిత్స ద్వారా పరిష్కరించకపోతే ప్రాణాంతకానికి దారితీస్తుంది. శరీరంలో ఎన్నో ముఖ్యమైన జీవక్రియలకు నీరు అవసరం. అందుకని కావాల్సినంత నీరు తాగడమే సరైన చర్య అవుతుంది. శరీరంలో నీటి పరిమాణం చాలా అధికంగా చేరితే అప్పుడు ఇన్ టాక్సికేషన్ కు దారితీస్తుంది. నీటి పరిమాణం పెరగడం వల్ల ఎలక్ట్రోలైట్స్ పలుచన అయిపోతాయి. అది శరీర సమతూకం తప్పేలా చేస్తుంది. తలనొప్పి, తల తిరగడం, అయోమయం, వాంతులు, కోమాలోకి వెళ్లడం దీనిలో కనిపిస్తాయి.



అలాగే శరీరంలో నీటి పరిమాణం తగ్గడాన్ని డీహైడ్రేషన్ గా చెబుతారు. శరీర జీవక్రియల నిర్వహణకు నీరు చాలకపోవడం వల్ల పలు సమస్యలు కనిపిస్తాయి. చెమటలు అధికంగా పట్టడం, విరేచనాలు, వాంతుల వల్ల నీరు తగ్గుతుంది. తగినంత నీరు తాగకపోయినా ఇదే పరిస్థితి ఏర్పడుతుంది. నోరు ఎండిపోవడం, అలసట, దాహం వేయడం అనే లక్షణాలు కనిపిస్తాయి. అలా గంటలు గడిచిన కొద్దీ అవయవాల వైఫల్యం ఏర్పడుతుంది. మొదట కిడ్నీల వైఫల్యం కనిపిస్తుంది. అయితే ఈ రెండింటిలో త్వరగా ప్రాణ ప్రమాదం వాటర్ ఇన్ టాక్సికేషన్ (అధిక నీరు వల్ల) వల్లే వస్తుంది. నీరు బాగా తగ్గిపోయినప్పుడు, ఎక్కువైనప్పుడు శరీరం నుంచి కొన్ని లక్షణాలు, సమస్యలు కనిపిస్తాయి. వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రాణాంతకం కాకుండా చూసుకోవచ్చు. సాధారణ నియమం ప్రకారం 2-3 లీటర్ల వరకు నీరు తీసుకోవాలి. లీటర్ కంటే తగ్గినా, 5 లీటర్ల కంటే పెరిగినా అప్పుడు రిస్క్ వస్తుంది.

# షమీ మళ్లీ జట్టులోకి వచ్చే అవకాశముంది: టీమ్ఇండియా మాజీ క్రికెటర్




మహ్మద్ షమీ కొంతకాలంగా జాతీయ జట్టుకు సెలెక్ట్ కావడం లేదు. త్వరలో స్వదేశంలో జరగనున్న దక్షిణాఫ్రికా సిరీస్‌కు ఎంపిక చేసిన స్క్వాడ్‌లో కూడా అతడు చోటు దక్కించుకోలేకపోయాడు. అదే సమయంలో షమీ రంజీల్లో మాత్రం అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. అలాగే తన ఫిట్‌నెస్‌పై వస్తున్న ఆరోపణలకు చెక్ పెట్టాడు. తాను మరోసారి టీమ్ఇండియా జెర్సీ ధరిస్తానని ఆశాభావమూ వ్యక్తంచేశాడు. అయితే అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ మాత్రం షమీకి మొండిచేయి చూపెడుతోంది. ఈ నేపథ్యంలో షమీ అంతర్జాతీయ కెరీర్ ముగిసినట్లేనని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరగనున్న సిరీస్‌కు కూడా అతడు ఎంపిక కాకపోవడంతో వీటికి మరింత బలం చేకూరుతోంది. అయితే షమీకి తప్పకుండా మరో అవకాశం వస్తుందని, అతడు తిరిగి జాతీయ జట్టులోకి వస్తాడని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా ఆశాభావం వ్యక్తంచేశాడు. 'షమీ మళ్లీ జాతీయజట్టులోకి రాదని సోషల్‌మీడియాలో వార్తలు వస్తున్నాయి. కానీ అవి వాస్తవం కాదు. సెలక్షన్ కమిటీ అలా అని ఎప్పుడూ చెప్పలేదు. అతడు మరో అవకాశం తప్పకుండా పొందుతాడు. దేశవాళీల్లో అతడు ఇలానే వికెట్లు తీస్తే తిరిగి కచ్చితంగా జాతీయజట్టులోకి వస్తాడు' అని ఆకాశ్ చోప్రా అన్నాడు. 'ఫాస్ట్ బౌలర్ల అవసరం టీమ్ఇండియాకు ఎంతో ఉంది. గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ నేపథ్యంలో షమీకి తప్పకుండా అవకాశం లభిస్తుంది. రానున్న రోజుల్లో ఇంకా చాలా మ్యాచ్‌లు జరగనున్నాయి. షమీ ఎంపిక విషయలో ఆందోళన పడాల్సిన అవసరం లేదు. అతడు తప్పకుండా పునరాగమనం చేస్తాడు' అని ఆకాశ్ చోప్రా విశ్లేషించాడు.

# ఐపీఎల్ 2026కి ధోనీ సిద్ధం.. కన్ఫర్మ్ చేసిన CSK సీఈఓ కాశీ విశ్వనాథ్




చెన్నై సూపర్ కింగ్స్, ధోనీ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్. %జూఖ% మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ 2026 ఐపీఎల్ ఆడడం కన్ఫర్మ్ అయింది. సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథ్ శుక్రవారం (నవంబర్ 7) న ధోనీ 2026 ఐపీఎల్ ఆడతాడని ధృవీకరించినట్టు క్రిక్ బజ్ కన్ఫర్మ్ చేసింది. "తదుపరి సీజన్‌కు అందుబాటులో ఉంటానని %మీా% మాకు చెప్పారు" అని విశ్వనాధ్ చెప్పారు. ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన తర్వాత ధోనీ 2026 ఐపీఎల్ ఆడతాని చెప్పలేదు. పైగా మోకాలి గాయంతో ఆడడంతో 2026 ఐపీఎల్ ఆడే విషయంలో అనుమానాలు నెలకొన్నాయి. సీఈఓ కాశీ విశ్వనాధ్ క్లారిటీ ఇవ్వడంతో ధోనీ ఐపీఎల్ జర్నీ కొనసాగనుంది. నవంబర్ 15న రిటెన్షన్ గడువుకు ముందే ట్రేడ్ చర్చలు ప్రారంభమయ్యాయి. ఐపీఎల్ 2-026 సీజన్ కోసం ప్రణాళికలు రూపొందించడానికి చెన్నై సూపర్ కింగ్స్ నవంబర్ 10, 11 తేదీలలో ఒక సమావేశాన్ని నిర్వహించనుంది. %జజూా% కాశీ విశ్వనాథ్, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ తో పాటు ధోనీ కూడా ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఐపీఎల్ 2025 సీజన్ లో ఋతురాజ్ గాయం కారణంగా టోర్నీ నుంచి మధ్యలోనే తప్పుకోవడంతో మిగిలిన మ్యాచ్ లకు ధోనీ కెప్టెన్సీ చేశాడు. ఐపీఎల్ 2008 లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్న ధోనీ మధ్యలో రెండు సీజన్ (2016,2017)ల పాటు రైజింగ్ పూణే సూపర్‌జెయింట్ తరపున 30 మ్యాచ్ లు ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ధోని పెద్దగా రాణించలేదు. ఈ సీజన్ లో మొత్తం 14 మ్యాచ్‌ల్లో 24.50 సగటుతో 196 పరుగులు చేశాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ.. గత సీజన్ లో రుతురాజ్ గైక్వాడ్ కు %జూఖ% కెప్టెన్సీని అప్పగించాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరపున ధోని 248 మ్యాచ్‌లు ఆడి 4,865 పరుగులు చేశాడు. జట్టును ఏకంగా ఐదు సార్లు ఛాంపియన్స్ గా నిలిపాడు. 2010, 2011, 2018, 2021, 2023లో చెన్నై జట్టు ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై దృష్టి పెట్టింది. రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను చర్చించడానికి త్వరలో మహేంద్ర సింగ్ ధోనీతో ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ త్వరలో సమావేశం కానున్నారు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై ఈ ముగ్గురూ చర్చించనుండగా.. తుది నిర్ణయం చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాసన్ తీసుకుంటారు.ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమైన సంగతి తెలిసిందే. ఈ సీజన్ లో తొలి మ్యాచ్ గెలిచి శు భారంభం చేసిన చెన్నై.. ఆ తర్వాత ఆడిన 9 మ్యాచ్ ల్లో 8 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఓవరాల్ గా 14 మ్యాచ్ ల్లో నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. వచ్చే సీజన్ కోసం మంచి జట్టును తయారు చేస్తాం అని ఐపీఎల్ సమయంలోనే ధోనీ చెప్పాడు.

# ఎనర్జిటిక్ స్టార్ తో 'ఓజీ' భామా?





చెన్నై బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ పరిచయం అసవరం లేని పేరు. నాని హీరోగా నటించిన %-%గ్యాంగ్ లీడర్%-% తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై %-%సరిపోదా శనివారం%-% తో మరో హిట్ ఖాతాలో వేసుకుంది. ఇటీవల రిలీజ్ అయిన %-%ఓజీ%-% లో భాగమైంది. ఈ సినిమా విజయంతోనూ ప్రియాంక పేరు వైరల్ గా మారింది. అయితే టాలీవుడ్ లో అమ్మడి కెరీర్ మాత్రం ఇంకా ఊపందుకోలేదు. కెరీర్ ప్రారంభమై ఐదేళ్లు అవుతున్నా? వేగం పుంజుకోలేదు. అందం ..అభినయం అన్ని ఉన్నా? అవకాశాలు అందుకోవడంలో వెనుకబడుతోంది. మరి ఈ వెనుక బాటుకు కారణం ఏంటి? అన్నది సస్పెన్స్.

**కెరీర్ ఇంకా స్లోగానే:**

అమ్మడు గ్లామర్ ఎలివేషన్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వదు. వీలైనంత వరకూ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలవైపే అడుగులు వేస్తుంది. మరి ఇలా ఇంకెంత కాలం నెట్టుకొస్తుందో చూడాలి. ప్రస్తుతం తమిళ్ లో %-%కెవిన్%-% అనే ఓ సినిమా చేస్తోంది. ఈ సినిమా మినహా కొత్త ఛాన్సులేవి లేవు. అయితే తాజాగా ఎనర్జిటిక్ స్టార్ రామ్ అప్ కమింగ్ ప్రాజెక్టో ఛాన్స్ అందుకుందనే ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రామ్ హీరోగా మహేష్ దర్శకత్వంలో %-%ఆంధ్రా కింగ్ తాలూకా%-% అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తి చేసుకుని నవంబర్ లో ఈ చిత్రం రిలీజ్ రానుంది.


**ఎవరికైనా సరైన రోల్:**

అటుపై రామ్.. కిషోర్ గోపు అనే కొత్త కుర్రాడితో ఓ సినిమా చేయనున్నాడు. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. ప్రస్తుతం గోపీ ఆ సినిమాకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాడు. ఇందులో హీరోయిన్ గా ప్రియాంక పేరు పరిశీలనలో ఉందని సమాచారం. రామ్ ఇమేజ్ కు తగ్గ హీరోయిన్లను కొంత మందిని పరిశీలించగా అందులో ప్రియాంక కూడా ఉందని తెలిసింది. ఇది లవ్ అండ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్. సినిమాలో హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉందిట. హీరోకి ధీటుగా హీరోయిన్ పాత్ర ఉంటుందంటున్నారు. ఈనేపథ్యంలో రామ్ సరసన ఏ నాయిక ఎంపికైనా మంచి పాత్ర పడ్డట్లే.

**నాని అందుకే రిపీట్ చేసాడు:**

ప్రియాంక మోహన్ మంచి పెర్ఫార్మర్ అని తొలి సినిమాతోనే నిరూపించింది. అటుపై శర్వానంద్ కు జోడీగా న టించిన %-%శ్రీకారం%-% లోనూ అలరించింది. అందులోనూ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలోనే కనిపించింది. తనలో ఆస్కిల్స్ చూసే నాని మళ్లీ %-%సరిపోదా శనివారం%-%లో హీరోయిన్ ఛాన్స్ ఇచ్చాడు. మరి ఈ బ్యూటీలో స్కిల్స్ ను రామ్ అండ్ కో ఎంత వరకూ వినియోగించుకుంటుందో చూడాలి.

# ఆ గ్యాప్ ను కీర్తి ఇలా కవర్ చేస్తుందా?



నేను శైలజ తో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ చైల్డ్ ఆర్టిస్టుగా కూడా పలు సినిమాలు చేశారు. తెలుగు లో చేసిన మొదటి సినిమానే మంచి హిట్ అవడంతో తర్వాత కీర్తికి వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. తక్కువ టైమ్ లోనే తెలుగులోని స్టార్లతో కలిసి నటించిన కీర్తి, మహానటి సినిమాలో సావిత్రిగా నటించి నేషనల్ అవార్డు కూడా అందుకున్నారు.

**వరుస సినిమాలను లైన్ లో పెట్టిన కీర్తి**

కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్ననాటి స్నేహితుడు ఆంటోనీని ప్రేమించి పెళ్లి చేసుకున్న కీర్తి, పెళ్లి తర్వాత కాస్త స్పీడు తగ్గించిందని అందరూ అనుకున్నారు. పెళ్లికి ముందు ఒప్పుకున్న సినిమాలు తప్పించి కొత్త సినిమాలకు సైన్ చేయడం లేదని, పెళ్లైందని కీర్తికి ఆఫర్లు తగ్గాయా లేదా అమ్మడిని మెప్పించే కథలతో డైరెక్టర్లు ఆమెను సంప్రదించడం లేదా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో కీర్తి మళ్లీ వరుసపెట్టి సినిమాలను లైన్ లో పెడుతున్నారు.

**విజయ్ దేవరకొండతో రౌడీ జనార్ధన్**

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న కీర్తి సురేష్ ఇప్పుడు పలు భాషల్లో అద్భుతమైన లైనప్ తో ఆడియన్స్ ను అలరించడానికి రెడీ అవుతున్నారు. తెలుగులో విజయ్ దేవరకొండతో కలిసి రౌడీ జనార్ధన్ అనే రొమాంటిక్ యాక్షన్ మూవీ చేస్తున్న కీర్తి, హిందీలో ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కోసం అక్క అనే పీరియాడికల్ డ్రామాను కూడా చేస్తున్నారు.కోలీవుడ్ లో మిస్కిన్ తో కలిసి ఓ కోర్టు రూమా డ్రామా చేస్తున్న కీర్తి, దాంతో పాటూ రివాల్వర్ రీటా కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటూ మలయాళ యాక్షన్ థ్రిల్లర్ తొట్టంలో కూడా కీర్తి కనిపించనున్నారు. చూస్తుంటే పెళ్లి తర్వాత వచ్చిన గ్యాప్ ను కీర్తి వరుస సినిమాలతో పూరించడానికే ఇలా సాలిడ్ లైనప్ తో రానుందని అనిపిస్తోంది. ఏదేమైనా రానున్న రోజుల్లో కీర్తి నుంచి పలు క్రేజీ ప్రాజెక్టులు రానున్నాయి

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com